స్వాగతిస్తోంది... రక్షణ రంగం!

సామాజిక గౌరవం, అధిక వేతనం, దేశ రక్షణలో పాలు పంచుకుంటున్నందుకు సంతృప్తి.. ఇవన్నీ త్రివిధ దళాల్లో ఉద్యోగాలతో సొంతమవుతున్నాయి. వీటిలో భాగం కావాలనుకున్న గ్రాడ్యుయేట్లు రాయాల్సిన పరీక్షల్లో సీడీఎస్ఈ ముఖ్యమైంది. ఇందులో అవకాశం వచ్చినవారు శిక్షణ తర్వాత నేరుగా లెవెల్-10 అధికారిగా విధులు నిర్వర్తించవచ్చు. భవిష్యత్తులో అత్యున్నత స్థాయినీ చేరుకోవచ్చు. ఇటీవలే సీడీఎస్ఈ-2024(I) ప్రకటన వెలువడింది!

యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ (యూపీఎస్సీ) ఏడాదికి రెండు సార్లు కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీడీఎస్ఈ) నిర్వహిస్తోంది. డిగ్రీ పూర్తయిన వారు, చివరి ఏడాది కోర్సులు చదువుతున్న వాళ్లు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. మహిళలకూ అవకాశం ఉంది. నియామకాలు.. పరీక్ష, మెడికల్ టెస్టులు, ఇంటర్వ్యూలతో ఉంటాయి.

సీడీఎస్ఈ రాత పరీక్ష ఇంటర్వ్యూ ఒక్కోటి 300 మార్కులకు నిర్వహిస్తారు. ఇంటర్వ్యూలో ఐదు రోజులపాటు వివిధ కోణాల్లో అభ్యర్థిని గమనిస్తారు. పలు పరీక్షల ద్వారా వీరిని వడపోస్తారు. ఇలా అన్ని విభాగాల్లోనూ సత్తా చాటినవారిని శిక్షణకు తీసుకుంటారు. అభ్యర్థుల ప్రాధాన్యం, మెరిట్ ప్రకారం.. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో సేవలు అందించవచ్చు. ఎయిర్‌ఫోర్స్ ఫ్లయింగ్ బ్రాంచ్‌లో అవకాశం వచ్చినవారికి పైలట్ శిక్షణ అందిస్తారు. అందులో రాణించిన వారిని ఫైటర్ పైలట్‌గానూ తీసుకుంటారు. సీడీఎస్ఈతో త్రివిధ దళాల్లో వేటికి ఎంపికైనప్పటికీ సివిల్ సర్వెంట్లతో సమాన మూల వేతనం (లెవెల్ 10 పే) అందుకోవచ్చు. విధుల్లో అత్యుత్తమ ప్రతిభ చూపినవారు భవిష్యత్తులో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లకు ఉన్నతాధికారీ కావచ్చు.

> గత ఫలితాల ప్రకారం యాభై శాతం మార్కులు పొందిన వారు తప్పకుండా విజయం సాధించవచ్చు. ఏటా రెండుసార్లు ప్రకటనల కారణంగా సీడీఎస్ఈని లక్ష్యంగా చేసుకున్నవారు విజయాన్ని అందుకోవచ్చు. ఈ సన్నద్ధతతోనే సీడీఎస్ఈతో సమాన స్థాయిలో ఉండే యూపీఎస్సీ నిర్వహించే మరో పరీక్ష.. సీఏపీఎఫ్ రాసుకోవచ్చు

శిక్షణ

అభ్యర్థి ఏ విభాగంలో ఎంపికైనప్పటికీ శిక్షణ వ్యవధిలో ప్రతి నెలా రూ.56,100 స్టైపెండ్ చెల్లిస్తారు. మిలటరీ అకాడెమీకి ఎంపికైనవాళ్లకు ఇండియన్ మిలటరీ అకాడెమీ దేహ్రాదూన్‌లో 18 నెలల శిక్షణ ఉంటుంది. నేవల్ అకాడెమీలో చేరినవాళ్లకు సుమారు 18 నెలలు కేరళలోని ఎజిమాలలో శిక్షణ అందిస్తారు. ఎయిర్‌ఫోర్స్ అకాడెమీ అయితే 18 నెలలు పైలట్ శిక్షణ నిర్వహిస్తారు. ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీ పోస్టులకు చెన్నైలో 11 నెలల శిక్షణ ఉంటుంది. ఓటీఏ శిక్షణ విజయవంతంగా పూర్తిచేసుకున్నవారికి మద్రాస్ విశ్వవిద్యాలయం పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ డిగ్రీని ప్రదానం చేస్తుంది.

ఉద్యోగంలో...

ఆర్మీలో లెఫ్టినెంట్, నేవీలో సబ్ లెఫ్టినెంట్, ఎయిర్ ఫోర్స్‌లో ఫ్లయింగ్/ గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్/ నాన్ టెక్నికల్) ఆఫీసర్ హోదాతో కెరియర్ ప్రారంభమవుతుంది. ఈ మూడూ సమాన హోదా (లెవెల్ 10) ఉన్న ఉద్యోగాలే. రూ.56,100 మూలవేతనం లభిస్తుంది. అదనంగా రూ.15,500 మిలటరీ సర్వీస్ పే చెల్లిస్తారు. డీఏ, హెచ్ఆర్ఏ, ప్రోత్సాహకాలు.. అన్నీ కలిపి సుమారు రూ.లక్ష వేతనం పొందవచ్చు. రెండేళ్ల అనుభవంతో ఆర్మీలో కెప్టెన్, నేవీలో లెఫ్టినెంట్, ఎయిర్‌ఫోర్స్‌లో ఫ్లయిట్ లెఫ్టినెంట్ హోదాలు సొంతం చేసుకోవచ్చు. ఆరేళ్లు విధుల్లో కొనసాగినవారు సంబంధిత దళాల్లో మేజర్/ లెఫ్టినెంట్ కమాండర్/ స్క్వాడ్రన్ లీడర్ గుర్తింపు పొందవచ్చు. 13 ఏళ్ల సేవలతో ఎయిర్ ఫోర్సులో వింగ్ కమాండర్ కావచ్చు. అదే నేవీలో కమాండర్, ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ హోదా అందుకోవచ్చు.

పరీక్ష ఇలా...

ఇంగ్లిష్, జనరల్ నాలెడ్జ్, ఎలిమెంటరీ మ్యాథమెటిక్స్‌లో ఒక్కో పేపర్ వంద మార్కులకు రాత పరీక్ష నిర్వహిస్తారు. ఒక్కో పేపర్‌కు రెండు గంటలు. మ్యాథ్స్‌లో వంద, మిగిలిన రెండు పేపర్లలోనూ 120 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. తప్పు సమాధానాలకు ఆ ప్రశ్నకు కేటాయించిన మార్కులో మూడో వంతు తగ్గిస్తారు. ఇంగ్లిష్ విభాగం మినహా మిగిలిన ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఉంటుంది. పరీక్షలో అర్హత సాధించడానికి ప్రతి పేపర్‌లోనూ కనీసం 20 శాతం మార్కులు పొందాలి. ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీ (ఓటీఏ) పోస్టులకు పరీక్ష, ఇంటర్వ్యూ ఒక్కోటి 200 మార్కులకే ఉంటాయి. కేవలం ఓటీఏ పోస్టులకే దరఖాస్తు చేసుకుంటే మ్యాథ్స్ పేపర్ రాయనవసరం లేదు.

గత కటాఫ్ ఇలా..

గత పరీక్షల ఫలితాలు గమనిస్తే.. 50 శాతం మార్కులు పొందినవారు తప్పనిసరిగా ఇంటర్వ్యూకి ఎంపికవుతున్నారు. అలాగే పరీక్ష, ఇంటర్వ్యూ రెండూ కలిపి 50 శాతం మార్కులు సాధిస్తే ఎయిర్‌ఫోర్స్‌లో అవకాశం దక్కుతుంది. 45 శాతం మార్కులతో మిలటరీ అకాడెమీ, నేవల్ అకాడెమీ, ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీలో చోటు పొందవచ్చు. 2022 సీడీఎస్ఈ(2) నియామకాల్లో (మొత్తం 600 మార్కులకు. ఓటీఏకు 400 మార్కులు) ఎయిర్ ఫోర్స్ 258, మిలటరీ అకాడెమీ 249, నేవల్ అకాడెమీ 248, ఓటీఏ మెన్ 180, ఓటీఏ విమెన్ 179 మార్కులు పొందిన వారు అవకాశం దక్కించుకున్నారు.

ముఖ్య వివరాలు

విద్యార్హత: మిలటరీ అకాడెమీ, ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీ పోస్టులకు ఏదైనా డిగ్రీ. నేవల్ అకాడెమీ ఉద్యోగాలకు బీటెక్. ఎయిర్‌ఫోర్స్ పోస్టులకు ఏదైనా డిగ్రీ, ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ చదివుండాలి. ప్రస్తుతం చివరి ఏడాది కోర్సులు చదువుతోన్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.

వయసు: ఇండియన్ మిలటరీ అకాడెమీ, నేవల్ అకాడెమీలకు జనవరి 2, 2001 - జనవరి 1, 2006 మధ్య జన్మించినవారు అర్హులు. ఎయిర్‌ఫోర్స్ అకాడెమీకి జనవరి 2, 2001 - జనవరి 1, 2005 మధ్య జన్మించాలి. కమర్షియల్ పైలట్ లైసెన్స్ ఉన్నవారికి గరిష్ఠ వయసులో రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది.

ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీ పోస్టులకు జనవరి 2, 2000 - జనవరి 1, 2006 మధ్య జన్మించినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఖాళీలు: 457. విభాగాల వారీ ఐఎంఏ-100, ఐఎన్ఏ-32, ఏఎఫ్ఏ-32, ఓటీఏ-293(వీటిలో 275 పురుషులకు, 18 మహిళలకు)

ఆన్‌లైన్ దరఖాస్తులు: జనవరి 9 సాయంత్రం 6 వరకు స్వీకరిస్తారు.

ఫీజు: రూ.200. మహిళలు, ఎస్సీ, ఎస్టీలు చెల్లించనవసరం లేదు.

పరీక్ష తేదీ: ఏప్రిల్ 21

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: అనంతపురం, హైదరాబాద్, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్.

వెబ్‌సైట్: https://upsc.gov.in

తాజా ఇంటర్నషిప్‌లు

హైదరాబాద్‌లో

కస్టమర్ సపోర్ట్

సంస్థ: ఐబీ క్రికెట్
స్టైపెండ్: నెలకు రూ.15,000-25,000
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
internshala.com/i/47d511

మార్కెటింగ్

సంస్థ: టెన్సర్‌గో సాఫ్ట్‌వేర్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: కంటెంట్ మార్కెటింగ్, కంటెంట్ రైటింగ్ మార్కెట్ అనాలిసిస్, ఎస్ఈఓ, ఎస్ఈఎం నైపుణ్యాలు
internshala.com/i/58d785

టెలికాలింగ్

సంస్థ: అడ్రాయిట్ పీపుల్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, సేల్స్
internshala.com/i/fe9241

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: రిజల్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 3
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, సేల్స్, సేల్స్‌ఫోర్స్, సేల్స్ పిచ్ నైపుణ్యాలు
internshala.com/i/d45aa3

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: మారియాక్స్ సాఫ్ట్‌వేర్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 3
అర్హతలు: సేల్స్, ఈమెయిల్ మార్కెటింగ్
internshala.com/i/97466a

వర్క్ ఫ్రమ్ హోమ్

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: సంకల్ప్ సిద్ధాంత్
స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఈమెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఫేస్‌బుక్ యాడ్స్, ఎస్ఈఓ, ఎస్ఈఎం నైపుణ్యాలు
internshala.com/i/746e6c

ట్యాలెంట్ అక్విజిషన్

సంస్థ: కన్సల్ట్ బే
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
internshala.com/i/25de2f

సన్నద్ధత

సబ్జెక్టుల్లోని ముఖ్యాంశాలను పునశ్చరణ చేసుకోవాలి. గతంలో చదివిన సబ్జెక్టులేనని నిర్లక్ష్యం చేయకుండా వాటిపై పట్టుసాధించడానికి ప్రయత్నించాలి.

■ జీకే, జనరల్ ఇంటెలిజెన్స్, జనరల్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్‌ల కోసం పోటీ పరీక్షల పాత ప్రశ్నపత్రాలను సాధన చేయాలి.

■ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండే మాక్ టెస్టులు రాయడం వల్లా ప్రయోజనం ఉంటుంది.

■ నెగెటివ్ మార్కులు లేవు. కాబట్టి ముందుగా తెలిసిన ప్రశ్నలు జవాబులు రాసి.. ఆ తర్వాత కాస్త ఆలోచించి తెలియనివాటికీ సమాధానాలు రాయాలి.

■ నిర్ణీత సమయంలోగా సమాధానాలు రాయడం సాధన చేయాలి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 26.01.2024
వెబ్‌సైట్: http://www.aai.aero/

విజయానికి..

✦ నోటిఫికేషన్‌లో సిలబస్ వివరాలు పేర్కొన్నారు. వాటిని శ్రద్ధగా పరిశీలించాలి.

✦ తాజా అభ్యర్థులు ప్రాథమికాంశాల నుంచి సన్నద్ధత ప్రారంభించాలి. ముఖ్యాంశాలు నోట్సు రాయాలి. పరిమితంగానే పుస్తకాలు ఎంచుకుని ఎక్కువ మాదిరి ప్రశ్నలు సాధన చేయాలి.

✦ సీడీఎస్ఈ పాత ప్రశ్నపత్రాలను బాగా అధ్యయనం చేయాలి. యూపీఎస్సీ వెబ్‌సైట్ నుంచి వీటిని పొందవచ్చు. జవాబులూ పొందుపరిచారు. ప్రశ్నపత్రంపై ప్రాథమిక అంచనాకు రావడానికి ఇవి ఉపయోగపడతాయి.

✦ సన్నద్ధత పూర్తయిన తర్వాత కనీసం పది నమూనా ప్రశ్నపత్రాలను సాధన చేయాలి. పరీక్షల వారీ ఫలితాలు విశ్లేషించుకోవాలి. వెనుకబడుతోన్న, తప్పులు జరుగుతోన్న అంశాలకు తుది సన్నద్ధతలో ప్రాధాన్యం ఇవ్వాలి.

✦ పరీక్షకు పది రోజుల ముందు నేర్చుకున్న అంశాలను మరోసారి పునశ్చరణ చేయాలి.

✦ రుణాత్మక మార్కులున్నాయి. తెలియని వాటిని వదిలేస్తేనే ప్రయోజనం.

సబ్జెక్టులవారీగా...

ఎలిమెంటరీ మ్యాథమెటిక్స్: పదో తరగతి స్థాయిలో ప్రశ్నలు వస్తాయి. అరిథ్‌మెటిక్ (నంబర్ సిస్టమ్, ఎలిమెంటరీ నంబర్ థియరీ), ట్రిగనోమెట్రీ, జామెట్రీ, మెన్సురేషన్, స్టాటిస్టిక్స్‌ల నుంచి వీటిని అడుగుతారు. ఈ పేపర్‌ను ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయుల్లో గణిత నేపథ్యం ఉన్నవారు కొంచెం సులువుగానే ఎదుర్కోవచ్చు. ప్యూర్‌సైన్స్, ఆర్ట్స్ విద్యార్థులు అదనంగా శ్రమించాలి. ముందుగా ప్రాథమికాంశాలను బాగా అధ్యయనం చేయాలి. ఆ తర్వాత వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధనచేస్తే మ్యాథ్స్ విద్యార్థులతో పోటీపడవచ్చు. సిలబస్‌లో పేర్కొన్న అంశాలను అనుసరించి.. 8, 9, 10 తరగతుల గణితం పాఠ్య పుస్తకాలు బాగా చదవాలి.

జనరల్ నాలెడ్జ్: దైనందిన జీవితానికి ముడిపడిన అంశాలే ప్రశ్నలుగా వస్తాయి. వర్తమాన సంఘటనలకు ప్రాధాన్యం. సైన్స్, టెక్నాలజీల్లో తాజా మార్పులపైనా కొన్ని ప్రశ్నలు అడుగుతారు. భారతదేశ చరిత్ర, భౌగోళికశాస్త్రం అంశాల్లో అభ్యర్థి అవగాహననూ పరీక్షిస్తారు. చరిత్ర, భౌగోళికశాస్త్రం, జాగ్రఫీ, పాలిటీ సబ్జెక్టులకు ఎన్‌సీఈఆర్‌టీ 8, 9, 10 తరగతుల పుస్తకాలు చదవాలి. లూసెంట్/ అరిహంత్ జీకే పుస్తకాల్లో ఏదైనా చదివితే సరిపోతుంది. సైన్స్ విభాగంలోని ప్రశ్నలకు ఎన్‌సీఈఆర్‌టీ 6-10 తరగతుల పుస్తకాల్లోని ముఖ్యాంశాలు చూసుకోవాలి. వర్తమాన అంశాలు, తాజా అభివృద్ధి కార్యక్రమాలు, నియామకాలు.. వీటికోసం ఏదైనా దినపత్రికను అనుసరించాలి. ముఖ్యాంశాలు నోట్సు రాసుకుని, పరీక్షకు ముందు మరోసారి చదవాలి.

ఇంగ్లిష్: అభ్యర్థి భాషను ఎలా అర్థం చేసుకుంటున్నారో తెలుసుకునేలా ప్రశ్నలు ఉంటాయి. కాంప్రహెన్షన్, ఎర్రర్స్ అండ్ ఎమిషన్స్, ఫిల్ ఇన్ ది బ్లాంక్స్, జంబుల్డ్ సెంటెన్స్, సెంటెన్స్ కరెక్షన్, సినానిమ్స్, యాంటనిమ్స్, ఇడియమ్స్ అండ్ ఫ్రేజెస్, పార్ట్స్ ఆఫ్ స్పీచ్, స్పెలింగ్ మిస్టేక్స్, సెంటెన్స్ ట్రాన్స్ఫర్మేషన్, రిపోర్టెడ్ స్పీచ్‌ల నుంచి ప్రశ్నలు సంధిస్తారు. ఎక్కువ ప్రశ్నలు హైస్కూల్ ఆంగ్ల పాఠ్యపుస్తకాల స్థాయిలోనే ఉంటాయి. 8, 9, 10 తరగతుల వ్యాకరణాంశాలను బాగా చదువుకోవాలి. ఆంగ్లంపై పట్టు లేనివారు జనరల్ ఇంగ్లిష్ (పియర్సన్/ టాటా మెక్‌గ్రా హిల్స్) పుస్తకంలోని మాదిరి ప్రశ్నలు సాధన చేస్తే, వీలైనన్ని ఎక్కువ మార్కులు పొందవచ్చు.

ఇంటర్వ్యూలు: ఇవి ఐదు రోజులు కొనసాగుతాయి. ఇందులో రెండు దశలుంటాయి. మొదటి దశలో అర్హత సాధిస్తేనే రెండోదానికి అవకాశం కల్పిస్తారు. తొలి రోజు స్టేజ్-1లో భాగంగా ఏదైనా చిత్రాన్ని చూపించి దాన్ని విశ్లేషించమంటారు. అభ్యర్థి జ్ఞాన నైపుణ్యం, అవగాహన సామర్థ్యాన్ని పరిశీలిస్తారు. ఈ విభాగంలో అర్హత సాధించినవారికి స్టేజ్-2లో భాగంగా నాలుగు రోజుల పాటు ఇంటర్వ్యూలు కొనసాగుతాయి. సైకాలజీ టెస్టులతోపాటు పలు ఇతర అంశాల్లో అభ్యర్థిని పరిశీలిస్తారు. ఇందులోనూ విజయవంతమైతే వైద్య పరీక్షలు నిర్వహించి శిక్షణలోకి తీసుకుంటారు.

ఎయిర్‌పోర్ట్స్ అథారిటీలో అవకాశాలు

చెన్నైలోని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్‌లోని వివిధ విమానాశ్రయాల్లో జూనియర్/ సీనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి, లక్షద్వీప్‌లకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, కంప్యూటర్ లిటరసీ టెస్ట్, ఫిజికల్ మెజర్‌మెంట్/ ఎండ్యూరెన్స్ టెస్ట్, డ్రైవింగ్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అభ్యర్థుల వయసు 20.12.2023 నాటికి 18 నుంచి 30 మధ్య సంవత్సరాల మధ్య ఉండాలి. గరిష్ఠ వయసులో ఎస్సీ/ ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీలు, ఎక్స్-సర్వీస్‌మెన్‌కు 3 ఏళ్లు, కేటగిరీని బట్టి.. ఏఏఐ ఉద్యోగులు, దివ్యాంగులకు 10-15 ఏళ్ల సడలింపు ఉంటుంది.

అన్-రిజర్వుడ్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు రూ.1000. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, ఎక్స్-సర్వీస్‌మెన్, పీడబ్ల్యూబీడీ, ఏఏఐలో ఏడాదిపాటు అప్రెంటిషిప్ శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది. పోస్టులను బట్టి విద్యార్హతలు, ఎంపిక విధానాలు వేర్వేరుగా ఉన్నాయి.

1. జూనియర్ అసిస్టెంట్ (ఫైర్ సర్వీసెస్): 73 ఖాళీలు. పదో తరగతి, మూడేళ్ల రెగ్యులర్ మెకానికల్/ ఆటోమొబైల్/ ఫైర్ డిప్లొమా పాస్వాలి. లేదా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులవ్వాలి. స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ కింద ఈ పోస్టులను ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు కేటాయించారు.

■ హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి/ ఈ ఉద్యోగ ప్రకటనకు ఏడాది ముందు నుంచీ మీడియం వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. లేదా ఈ ఉద్యోగ ప్రకటనకు రెండేళ్ల ముందు నుంచీ లైట్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. టెంపరరీ, లెర్నింగ్ లైసెన్స్‌లను అనుమతించరు. ■ అభ్యర్థులకు దృష్టి, వినికిడి సమస్యలు ఉండకూడదు. ■ పురుష అభ్యర్థుల ఎత్తు 167 సెం.మీ. ఉండాలి. ఛాతీ 81 సెం.మీ. ఉండి, గాలి పీల్చినప్పుడు 5 సెం.మీ. పెరగాలి. బరువు 55 కేజీలు ఉండాలి.

■ మహిళా అభ్యర్థుల ఎత్తు 157 సెం.మీ., బరువు 45 కేజీలకు తక్కువ కాకుండా ఉండాలి.

ఎంపిక: స్టేజ్-1లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) నిర్వహిస్తారు. వ్యవధి 2 గంటలు. దీంట్లో యూఆర్/ ఈడబ్ల్యూఎస్/ ఓబీసీ అభ్యర్థులు 50 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 40 శాతం మార్కులు సాధించాలి.

■ పార్ట్-1లో 50 శాతం ప్రశ్నలు బేసిక్ మ్యాథమెటిక్స్, బేసిక్ సైన్స్, ఎలిమెంటరీ ఇంగ్లిష్/ గ్రామర్‌ల నుంచి ఉంటాయి. ప్రశ్నపత్రం 10వ తరగతి స్థాయిలో ఉంటుంది.

■ పార్ట్-బీలో 50 శాతం ప్రశ్నలు జనరల్ నాలెడ్జ్, జనరల్ ఇంటెలిజెన్స్, జనరల్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ నుంచి అడుగుతారు. ప్రశ్నలు 12వ తరగతి స్థాయిలో ఉంటాయి.

స్టేజ్-2: సీబీటీ పాసైన అభ్యర్థులకు డ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. దీంట్లో పాసైతే డ్రైవింగ్, ఫిజికల్ ఎండ్యురెన్స్ టెస్ట్‌లు నిర్వహిస్తారు.

ఫిజికల్ ఎండ్యురెన్స్ టెస్ట్: దీంట్లో భాగంగా.. 100 మీటర్ల రన్నింగ్, రోప్, పోల్ క్లైంబింగ్, హ్యూమన్ డమ్మీతో 60 మీటర్ల రన్నింగ్, నిచ్చెన ఎక్కడం ఉంటాయి. ప్రతి టెస్ట్‌కూ 20 మార్కులు.

2. జూనియర్ అసిస్టెంట్ (ఆఫీస్): 2 పోస్టులు. డిగ్రీ పాస్వాలి.

ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష 100 మార్కులకు ఉంటుంది. వ్యవధి 2 గంటలు. రాత పరీక్షలో పాసైన అభ్యర్థులకు ఎంఎస్-ఆఫీస్‌లో కంప్యూటర్ లిటరసీ టెస్ట్ నిర్వహిస్తారు.

■ 50 శాతం ప్రశ్నలు విద్యార్హతల సబ్జెక్టులకు సంబంధించినవి ఉంటాయి. ■ జనరల్ నాలెడ్జ్, జనరల్ ఇంటెలిజెన్స్, జనరల్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్‌లో 50 శాతం ప్రశ్నలు అడుగుతారు. ■ ఈ పోస్టులను దివ్యాంగులకు కేటాయించారు. వీరు సీబీటీలో 40 శాతం కనీసార్హత మార్కులు సాధించాలి.

3. సీనియర్ అసిస్టెంట్ (ఎలక్ట్రానిక్స్): 25 ఖాళీలు. ఎలక్ట్రానిక్స్/ టెలికం/ రేడియో ఇంజినీరింగ్ డిప్లొమా, సంబంధిత విభాగంలో రెండేళ్ల పని అనుభవం ఉండాలి.

ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష 100 మార్కులకు ఉంటుంది. వ్యవధి 2 గంటలు.

■ విద్యార్హతలకు సంబంధించిన సబ్జెక్టుల నుంచి 70 శాతం ప్రశ్నలు అడుగుతారు. ■ జనరల్ నాలెడ్జ్, జనరల్ ఇంటెలిజెన్స్, జనరల్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ నుంచి 30 శాతం ప్రశ్నలు ఇస్తారు. యూఆర్/ ఈడబ్ల్యూఎస్/ ఓబీసీ అభ్యర్థులు 50 శాతం, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 40 శాతం మార్కులు సాధించాలి.

4. సీనియర్ అసిస్టెంట్ (అకౌంట్స్): 19 పోస్టులు. బీకామ్ పాసై.. రెండేళ్ల ఉద్యోగానుభవం ఉండాలి. ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్ తయారీ, ట్యాక్సేషన్, ఆడిట్, ఫైనాన్స్, అకౌంట్స్ రంగాల్లో పరిజ్ఞానం ఉండాలి.

ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాత పరీక్షకు 100 మార్కులు. వ్యవధి 2 గంటలు. ఎంఎస్-ఆఫీస్‌లో కంప్యూటర్ లిటరసీ టెస్ట్ ఉంటుంది. సీబీటీలో అర్హత సాధించినవారికి కంప్యూటర్ లిటరసీ టెస్ట్ నిర్వహిస్తారు. ఇది అర్హత పరీక్ష మాత్రమే. సీబీటీలో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుంది.

■ విద్యార్హతలకు సంబంధించిన సబ్జెక్టుల నుంచి 70 శాతం ప్రశ్నలు ఇస్తారు. ■ 30 శాతం ప్రశ్నలు జనరల్ నాలెడ్జ్, జనరల్ ఇంటెలిజెన్స్, జనరల్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ నుంచి అడుగుతారు. ■ యూఆర్/ ఈడబ్ల్యూఎస్/ ఓబీసీ అభ్యర్థులు 50 శాతం, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 40 శాతం మార్కులు సాధించాలి.

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

సిపెట్‌లో టీచింగ్ పోస్టులు

అహ్మదాబాద్‌లోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సిపెట్) ఒప్పంద ప్రాతిపదికన 9 టీచింగ్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

❖ అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఇంగ్లిష్)- 1
❖ అసిస్టెంట్ ప్రొఫెసర్ (మ్యాథ్స్)- 1
❖ లెక్చరర్ (ప్లాస్టిక్ టెక్నాలజీ)- 2
❖ లెక్చరర్ (ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెషిన్ మెయింటెనెన్స్)- 1
❖ లెక్చరర్ (కెమిస్ట్రీ)- 1
❖ అసిస్టెంట్ ప్లేస్‌మెంట్ కన్సల్టెంట్- 1
❖ అసిస్టెంట్ లైబ్రేరియన్లు- 2

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ/ నెట్/ స్లెట్/ సెట్‌తో పాటు పని అనుభవం.

దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'ది జాయింట్ డైరెక్టర్ & హెడ్, సిపెట్-ఐపీటీ, ప్లాట్ నెం.630, ఫేజ్-4, అహ్మదాబాద్' చిరునామాకు రిజిస్టర్డ్/ స్పీడ్ పోస్టు ద్వారా పంపాలి.

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 24-01-2024.

వెబ్‌సైట్: https://www.cipet.gov.in/

విజయనగరం జిల్లాలో..

విజయనగరంలోని జిల్లా వైద్యారోగ్య అధికారి కార్యాలయం- ఒప్పంద ప్రాతిపదికన విజయనగరం జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో 3 స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

అర్హత: బీఎస్సీ (నర్సింగ్)/ జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ.

వయసు: 42 సంవత్సరాలు మించకూడదు.

వేతనం: నెలకు రూ.27,675.

దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను డీఎంహెచ్‌వో, విజయనగరం చిరునామాకు పంపించాలి.

వెబ్‌సైట్: https://vizianagaram.ap.gov.in/

ప్రవేశాలు

ఐఐటీ గాంధీనగర్‌లో ఎమ్మెస్సీ

ఐఐటీ గాంధీనగర్ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కాగ్నిటివ్ సైన్స్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

అర్హత: సంబంధిత బ్యాచిలర్స్ డిగ్రీ.

ప్రోగ్రామ్ వ్యవధి: రెండేళ్లు.

ఎంపిక: కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్ విభాగాలను జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ద్వారా; కాగ్నిటివ్ సైన్స్ విభాగ